అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్


కనిగిరిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల, చింతలచెరువు, ఇతర నేతలు


సింగరాయకొండ పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు


పామూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి, నేతలు


పొన్నలూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

సింగరాయకొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విమర్శించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్లో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లవుతున్నా నేటికీ దేశంలో కుల వ్యవస్థ మహమ్మారి కోరలు చాచి బుసలు కొడుతుందని ఆరోపించారు. ప్రభుత్వంలో అరాచకాలు, దౌర్జన్యాలు యథేచ్ఛగా జరుగుతున్నా ఎటువంటి చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం అధికారంలో ఉన్న ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని అందించాలని వివరించారని, కానీ కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాత్తు సీఎం చంద్రబాబు నాయకుడు వైఎస్సార్ సీపీ వారికి ఎటువంటి పథకాలు ఇవ్వొద్దని బహిరంగంగా చెబుతున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్ సీపీలో సామాజిక న్యాయం అమలు జరిగిందని గుర్తు చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా పరంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. విజయవాడలో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనంలో కరెంటు లేదని, విగ్రహాన్ని ధ్వంసం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి తరువాత అన్నదానం ఏర్పాటు చేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటానికి, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీపీ కట్టా శోభారాణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, మహిళ అధ్యక్షురాలు యనమల మాధవి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలీం, యువజన విభాగం అధ్యక్షుడు మారంరెడ్డి గంగాధర్‌రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి గుప్తా, రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ పఠాన్ రియాజ్, పులగర క్రిష్టయ్య, పెరికాల సునీల్, రాపూరి ప్రభావతి, బుజ్జమ్మ, పాటిబండ్ల కోటేశ్వరరావు, షేక్ కరీం, ఆదిపోగు యజ్ఞదత్తు, వాయిల పున్నయ్య, సుదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: అట్టడుగు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని విగ్రహానికి పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప ప్రజాస్వామ్య వాది అని కీర్తించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకనుగుణంగా ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. భావితరాలకు గుర్తుండేలా విజయవాడలో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్లు సీహెచ్ సాల్మన్ రాజు, వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, కటికల వెంకట రత్నం, రాచపుడి మాణిక్యరావు, అబ్రహం లింకన్, పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఆవుల భాస్కర్‌రెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, వెంకట రత్నం, డాక్టర్ ఎస్‌కే రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, యక్కంటి శ్రీను, తమ్మినేని సుజాత, కామిశెట్టి దీప, ఎ నాగమణి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఎస్‌కే రహీం, ఎస్‌కే జిలానీ బాష, చింతం శ్రీను, ఎస్‌కే ఖాశింసా, నానిరెడ్డి, తూము కృష్ణారెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, దాసరిమురళీ, రామనబోయిన శ్రీను, గాలినాగేశ్వరావు, మూలే రాజశేఖరరెడి, మితికల గురవయ్య, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సాంబరెడ్డి, చింతంగుంట్ల కిషోర్, దానయ్య, రణధీర్‌రెడ్డి, రామయ్య, ఇతర నేతలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మాధవరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆరోగ్య శాఖ మెడికల్ అధికారి సందీప్, వారి సిబ్బంది నివాళులర్పించారు. దళిత నాయకులు మురహరి నర్సయ్య, కత్తి తిరిపాలు, ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, అంబేడ్కర్ సంఘ నాయకులు కలవకూరి శాంతరాజు, కొటికల బాలబాదుర్ల, విశ్రాంతి హెచ్ఎం కోటపాటి శేషయ్య, ఉస్తేల కాంతారావు, సర్పంచ్ కత్తి రాజారావు, మాజీ సర్పంచ్ బలసాని కోటయ్య, ఏలిక వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో నివాళులర్పిస్తున్న చింతపల్లి హరిబాబు, ఇతర నేతలు

పామూరు: భారత రాజ్యాంగ రూపకల్పనకు, దళితుల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి ఎనలేనిదని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎం గురవయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడు చెనికల శ్రీను, పిన్నిక త్తయ్య, పాలేటి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం మాజీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బొమ్మల సెంటర్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, ఎంపీటీసీ బొడ్డు రవీంద్ర, దేవరపల్లి వరుణ్, శిఖా సుబ్బారావు, కసుకుర్తి నవీన్, జిల్లా చంద్ర, లింగారెడ్డి సురేంద్రరెడ్డి, పేరూరి కమలాకర్ పాల్గొన్నారు.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. ఎంపీడీఓ జగదీష్, నాయకులు బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సర్పంచ్ కదిరిభాస్కర్, అలికేపల్లి కోటేశ్వరరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, బొల్లినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అంబేడ్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో పొన్నలూరులో భారీ ర్యాలీ చేపట్టారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, మాజీ సర్పంచ్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సింగరాయకొండలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్, నేతలు

కొండపి: అణగారిన వర్గాల ఆశాకిరణం అంబేడ్కర్ అని జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు. పెట్లూరులో వైఎస్సార్ సీపీ నాయకుడు చిప్పపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎంపీటీసీ కోటి రత్నం, శ్రీను, చెన్నకృష్ణ, సాంబయ్య, బ్రహ్మయ్య, సురేష్, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని హైకోర్టు న్యాయవాది మన్నం సుధీకుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. తొలుత స్థానిక బీసీ కాలనీ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. సాంబశివరావు, శ్యాం, మోహన్, శీను తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, పీసీ కేశవరావు, పందిటి మోహన్, జీపీ రామారావు, గుజ్జు బాలిరెడ్డి, పవన్ కళ్యాణ్, ఖాశింపీరా, బషీరా, ప్రసన్న, నరేంద్ర, పాశం పిచ్చయ్య, శాంతరాజు, దేవరాజు గట్టు శివ కాశయ్య, వీవీఆర్ మనోహర్‌రావు, దేపూరి వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, ఆర్ కొండయ్య, టీఐ ప్రతాప్, సీహెచ్ కిషోర్, ఏపీటీఎఫ్ నాయకులు రాజ్‌కుమార్, పెన్నా వెంకటేశ్వర్లు, నాలి వెంకటేశ్వర్లు, వి భాస్కర్‌రెడ్డి, మచ్చ ప్రసాద్, ఎం రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, స్థానిక భవన్‌లో మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్, పార్టీ జిల్లా నాయకులు సానికొమ్ము రంగనాయకులరెడ్డి, న్యాయవాది సీహెచ్ కిషోర్‌లు, పెన్షన్ భవన్‌లో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినేని పెద్దిరెడ్డి, ఎల్ నరసింహారావు, ముక్కు వెంకటరెడ్డి, కేశవరావు, తిరుపతిరెడ్డి, నాగభూషణం, కే కృష్ణమూర్తి, మాల కొండారెడ్డి, విక్టర్, మీగడ వెంకటేశ్వరరెడ్డి తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. శంఖవరంలో ఏడీపీఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురవయ్య 100 కుటుంబాలకు డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాలను అందచేశారు.

టంగుటూరు: స్థానిక బొమ్మల సెంటర్‌లో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారుడు, ఇన్‌కంట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేడ్కర్, జ్యోతిరావ్ పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): భారత రాజ్యాంగం ద్వారా కులమతాల అడ్డుగోడలను తొలగించిన గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి కొనియాడారు. జరుగుమల్లి మండలం పాలేటిపాడులో వైఎస్సార్ సీపీ నాయకులు దగ్గుమాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, పిన్నిక శ్రీనివాసులు పాల్గొన్నారు.


కొండపిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు


అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఇన్‌కంట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు


మర్రిపూడిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి


కనిగిరిలో అంబేడ్కర్ చిత్రపటాలు అందచేస్తున్న చైర్మన్ గఫార్, బాల గురవయ్య

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ మండల కమిటీ నియామకం

పామూరు: వైఎస్సార్ సీపీ మండల కమిటీని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు మేరకు కేంద్ర కార్యాలయం సోమవారం ప్రకటించింది. పార్టీ మండల అధ్యక్షునిగా ఇదివరకే గంగసాని హుసేన్‌రెడ్డి నియమితులు కాగా ప్రస్తుతం 19 మందితో మండల కమిటీని ప్రకటించారు. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా పోలినేని శ్రీనివాసులు, ఎలికా అచ్చయ్య, కార్యదర్శులుగా పుట్లూరి రవీంద్రారెడ్డి, మన్నం మాధవరావు, పాలేటి ప్రేమ్‌కుమార్, శ్రీరామ విజయలక్ష్మి, గద్దే చిన్న తిరుపతయ్య, షేక్.ఖాజామస్తాన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా దూపాటి నారాయణరావు, కసిరెడ్డి శ్రీనివాసులు, చల్లగొలుసు లక్ష్మయ్య, ముప్పారపు జాంబయ్య, శెట్టిపల్లి మాలకొండయ్య, పేరం మాల్యాద్రిరెడ్డి, పోలు మల్లికార్జునరెడ్డి, పైడాల వెంకటరెడ్డి, గుంటుపల్లి చెంచునాయుడు, గుంటుపల్లి నాగేశ్వరరావు, బూసి వెంకటేశ్వరరెడ్డిలను నియమించారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1.10 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,10,393 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్. నరసింహబాబు తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.60,880, లడ్డుప్రసాదాల అమ్మకంద్వారా రూ.22,480, ఆలయంవద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.24,033, స్వామి శ్రీపాద కానుకల ద్వారా రూ.3 వేలు వచ్చినట్లు వారు తెలిపారు.

ఖాదర్‌బాష భౌతికకాయానికి దద్దాల నివాళి


ఖాదర్‌బాష భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల

కనిగిరిరూరల్: అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకుడు ఎస్‌కే ఖాదర్ బాష భౌతికకాయాన్ని సోమవారం పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు జి.ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, సిరుప గోవర్ధన్‌రెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, చింతం శ్రీను, ఎస్‌కే ఖాశింసా, షరీఫ్, నాగూర్ వలి, ఈర్ల శ్రీను, కేశవ, రహిమాన్ పాల్గొన్నారు.

పెద వెంకటేశ్వర్లుకు నివాళులు

పొన్నలూరు: మండలంలోని కోటపాడు పంచాయతీ బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గజ్జల పెద వెంకటేశ్వర్లు దశదిన కర్మకు ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. పెద వెంకటేశ్వర్లు చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. సానేపల్లి బ్రహ్మారెడ్డి, జెడ్ మేకపాడు సర్పంచ్ కాటూరి రంగయ్య, నారపురెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలతో విజ్ఞానం పెంపు

పామూరు: ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లోని అంతర్గత విజ్ఞానాన్ని వెలికితీస్తాయని సామాజిక కార్యకర్తలు జొన్నలగడ్డ గోవిందయ్య, కొట్టే రవీంద్ర అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలైన వారికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. హెచ్ఎం యం.రామస్వామి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన, బీటీఏ నాయకులు టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీదేవి, భూదేవి విగ్రహమూర్తులకు ఆభరణాలు అందజేత

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయ్యలూరివారిపల్లె తిరుమలనాథస్వామి ఆలయం శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి మూల విగ్రహమూర్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు వెండి పాదుకలు, హస్తాలు ఆభరణాలను సోమవారం ఆలయ అర్చకులు రామ్మూర్తికి అందజేశారు. దాతలు ముత్యాల వెంకట కొండారెడ్డి, రామసుబ్బమ్మ, భాస్కర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, అరుణ స్వామివార్లకు అందజేసిన ఆభరణాలకు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి ఆభరణాలు అందజేశారు. గంగిరెడ్డి రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, లక్ష్మీదేవి, గానుగపెంట నారాయణరెడ్డి, రోసిరెడ్డి, ఆవుల వెంకటనారాయణ పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యశాలకు స్థల పరిశీలన

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని డీజీపేటకు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 167బీ జాతీయ రహదారి పక్కన స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ స్థలం లేకపోగా దాతల సాయంలో స్థలం కేటాయింపునకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

మంగమ్మ గరటయ్య స్వామికి ప్రత్యేక పూజలు


విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం


పాపిరెడ్డిపల్లి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కుంకుమ బండి

హనుమంతునిపాడు: మండల పరిధిలోని నందనవనం పంచాయతీ మంగమ్మపల్లిలో వెలసిన మంగమ్మ తల్లి గరటయ్య స్వామి తిరునాళ్ల మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పాపిరెడ్డిపల్లి, మంగంపల్లి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కుంకుమ బండ్లు ఏర్పాటు చేశారు. గుడిచుట్టూ ప్రదక్షలు నిర్వహించి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ప్రత్యేక పొంగళ్లను ఏర్పాటు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ ప్రభపై ఏర్పాటు చేసిన పాటకచేరి, చిన్నారులతో భరత నాట్య ప్రదర్శలు అందరిని అలరించాయి. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని స్వామికి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. మంగళవారంతో తిరునాళ్ల ముగియనుంది. దాతలు మజ్జిగ, తాగునీటి చలివేంద్రాలు ఏర్పాటుచేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


వారోత్సవాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న అగ్నిమాపక అధికారి రమణారెడ్డి

టంగుటూరు: అగ్నిమాపక శాఖ వారోత్సవాలను స్థానిక కేంద్రంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖాధికారి రమణారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు విద్యాసంస్థలు, పరిశ్రమలు, నివాస సముదాయాలు, పెట్రోల్ బంకులు, ఆస్పత్రులు తదితర ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం అగ్నిమాపక పరికరాల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటరావు అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ముందుగా అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

వెలిగండ్ల ఎస్సైగా కృష్ణపావని


ఎస్సై కృష్ణ పావని

వెలిగండ్ల,(కనిగిరిరూరల్): వెలిగండ్ల ఎస్సైగా జి.కృష్ణపావని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు తాలుకా పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఈమె బదిలీపై వెలిగండ్లకు వచ్చారు. గతంలో హనుమంతునిపాడు ఎస్సైగా పనిచేశారు.

సరస్వతి దేవి విగ్రహావిష్కరణ


సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీపీఓ

టంగుటూరు: మండలంలోని కాకుటూరువారిపాలెంలో ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ అంబేడ్కర్ కలలు కన్న సామాజిక న్యాయం గురించి, సామాజిక సమానత్వ సాధనకు ప్రజలు ఆచరించాల్సిన అంశాల గురించి మాట్లాడారు. సర్పంచ్ కొమ్మినేని రమణమ్మ, ఈఓఆర్డీ రామసుబ్బారావు, కార్యదర్శి బాషా, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి తిరునాళ్ల


పూజలందుకుంటున్న అభయాంజనేయస్వామి మూలవిరాట్


విద్యుత్ ప్రభ

మర్రిపూడి: మండలంలోని వల్లాయపాలెం పంచాయితీ నిర్మాపురం రెవెన్యూ పరిధిలో వేంచేసిన అభయాంజనేయస్వామి తిరునాళ్ల వైభవంగా నిర్వహించారు. సోమవారం ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్లను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు అన్నదానం చేశారు. విద్యుత్ ప్రభ ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై రమేష్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పేద విద్యార్థినికి ప్రోత్సాహం


విద్యార్థినికి ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న డీఎస్పీ

కనిగిరిరూరల్: ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో 989 మార్కులు సాధించి ప్రతిభ చాటిన ఎస్‌కే నజ్మాను సోమవారం డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ అభినందించారు. పట్టణంలో తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేసుకుని జీవించే ఎస్‌కే మహమ్మద్ ఎంతో కష్టపడి తన కుమార్తెను చదివించడాన్ని అభినందించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని.. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలన్నారు. విద్యార్థిని ఎస్‌కే నజ్మాను అభినందించి ప్రోత్సాహకాన్ని డీఎస్పీ అందజేశారు. నీట్ పరీక్షలు రాయించి ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. సీఐ ఎస్‌కే ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాం పాల్గొన్నారు.

కనిగిరిలో పిచ్చికుక్క స్వైరవిహారం

కనిగిరిరూరల్: పట్టణంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. స్థానిక సాయిబాబా దేవస్థానం, వెనుక వీధి, పరిసర ప్రాంతాల్లో పిచ్చికుక్క పిల్లవాడ్ని తీవ్రంగా వేలుకు గాయపర్చింది. హోటల్ మహిళా యజమానిని చేతిపై దాడి చేసి గాయ పరిచింది. బ్యాంక్ దగ్గర ఓ మహిళపై, పాదచారునలు ఇలా అనేక మందిపై దాడి చేసి గాయపరిచ్చింది. పట్టణంలోని సుమారు 10మందిని గాయపర్చినట్లు తెలిసింది.